# నేడు కలెక్టరేట్లో జరిగే ప్రజావాణి రద్దు

**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 14(ప్రజా జ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నేడు సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. పరిపాలనా కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 15, డిసెంబర్ 2025 | www.prajajyothinews.com | పేజీలు :10


## రేపటి నుండి ధనుర్మాసం ఉత్సవాలు

### ఉత్సవాలకు సిద్ధమైన బోయినపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం



బోయినపల్లి, డిసెంబర్ 14.(ప్రజా జ్యోతి): విష్ణుమూర్తికి ఇష్టమైన మాసం ధన్మర్మాసం. విష్ణు ఆలయాల్లో నెల రోజుల పాటు విశేషమైన సేవలు జరిపిస్తారు. దేవతలు కూడా ఈ మాసాన్ని బ్రహ్మ ముహూర్తంగా భావిస్తారు. కంటోన్మెంట్ ప్రాంతం లో ప్రసిద్ధి చెందిన బోయిన పల్లి న్యూ సిటీ కాలనీ లో ని వేంకటేశ్వర స్వామి ఆలయం లో మంగళవారం ఉదయం 6.గంటలకు నెలగంటు పెట్టేందుకు బ్రాహ్మణు లు నిర్ణయిం చారు. ఈ నేపథ్యం లో ఉత్సవ విగ్రహాలను శిధి చేసే పనిలో వున్నారు రేపు 16 డిసెంబర్ నాడు ప్రారంభమై జనవరి 14 సంక్రాంతి ముందు రోజు తో ముగుస్తుంది . ఈ మాసంలో మేలుకొలుపులు గంటజంగాల పాటలు ఇళ్ల ముందు రంగవల్లుల సందడి ఉంటుంది.మహిళలు తెల్లవారు జామునే వెనకటేశ్వర స్వామి ఆలయాలకు చేరుకొని దేవాలయాల్లో గోదాం రంగనాథ స్వాములకు కొలవడం ఈ నెలంతా జరుగుతుంది. గంగిరెద్దుల ఆటలు విధుల్లో కనిపించనున్నాయి. సంక్రాంతి వరకు ఈ వేడుకల అనందాయకంగా నిర్వహిస్తారు. ముక్కోటి ఏకాదశి నాడు మహావిష్ణువుని ఉత్తర ద్వారం ద్వారా వెళ్లి దర్శిస్తే దేవతలు దీవిస్తారనేది నమ్మకం. శ్రీవెంకటేశ్వరస్వామి దేవాస్థానాల్లో నెలం రోజులు పాటు ధనుర్మాస వేడుకుల్లో భాగంగా 30 పాశురాల్లో గోదారంగనాథస్వాములకు భక్తులు పూజలు నిర్వహించనున్నారు.



# ప్రశాంతంగా ముగిసిన రెండో దశ ఎన్నికలు

**23 గ్రామ పంచాయతీలు, 183 వార్డు స్థానాలకు ఎన్నికలు**
**- ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు**
**- ముడిమ్యాల ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**

చేవెళ్ల డిసెంబర్ 14(ప్రజా జ్యోతి):చేవెళ్లలో రెండో దశ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 25 గ్రామ పంచాయతీ స్థానాలకు రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. 218 వార్డులకు 35 వార్డులు ఏకగ్రీవం కాగా, ఆదివారం 23 గ్రామపంచాయతీలు, 183 వార్డు స్థానా లకు ఎన్నికలు జరిగాయి. ఎన్నికల కేంద్రాలలో ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎలా ంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. చేవెళ్ల మండలంలో 83% పోలింగ్ నమోదయింది.
ముడిమ్యాల ఎన్నికల కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్
రెండో దశ ఎన్నికలలో భాగంగా జిల్లా కలెక్టర్ నారాయ ణరెడ్డి చేవెళ్ల మండలం ముడిమ్యాల ఎన్నికల కేంద్రాన్ని సందర్శించారు.


## రామప్ప ఆలయాన్ని సందర్శించిన యునెస్కో భారత రాయబారి

వివరాలు 3లో..



## డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్‌కు అరుదైన గౌరవం

**- అమెరికా కాంగ్రెషనల్ మెడలియన్, ప్రొక్లమేషన్‌తో సత్కారం**



వివరాలు 2లో..

## భర్తను ట్రాక్టర్‌తో తొక్కించి హత్య..



పరిగి, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి): అక్రమ సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడన్న కారణంతో భార్య తన ప్రియుడితో కలిసి భర్తను దారుణంగా హత్య చేసిన ఘటన వికారాబాద్ జిల్లా కుల్కచెర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన కేసులో నిందితులిద్దరినీ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.కేసు వివరాల ప్రకారం చౌడపూర్ గ్రామానికి చెందిన కర్రె కవిత భర్త కర్రె రత్నయ్య (32) బ్రుందావన్ బీరు ఫ్యాక్టరీలో లేబర్‌గా పని చేస్తూ వ్యవసాయ పనుల నిమిత్తం ప్రతిరోజూ

వివరాలు 7లో..

# డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్‌కు అరుదైన గౌరవం

## - అమెరికా కాంగ్రెషనల్ మెడలియన్, ప్రొక్లమేషన్‌తో సత్కారం



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):** అమెరికా కాంగ్రెస్ అందించే అత్యంత ప్రతిష్ఠాత్మక పురస్కారాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు కజకిస్తాన్ గౌరవ కాన్సుల్‌గా పని చేస్తున్న డాక్టర్ నవాబ్ మీర్ నాసీర్ అలీ ఖాన్‌కు దక్కాయి. అవి.. యునైటెడ్ స్టేట్స్ కాంగ్రెషనల్ మెడలియన్, యునైటెడ్ స్టేట్స్ కాంగ్రెషనల్ ప్రొక్లమేషన్. ఈ పురస్కారాలను అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలోని క్యాపిటల్ హిల్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో యూఎస్ కాంగ్రెస్ సభ్యుడు (ఇల్లినాయిస్ రాష్ట్రం 1వ కాన్గ్రెషనల్ జిల్లా ప్రతినిధి), యూఎస్ హౌస్ కమిటీ ఆన్ ఫారిన్ అఫైర్స్, హౌస్ కమిటీ ఆన్ అగ్రికల్చర్‌లో సభ్యుడు జోనాథన్ ఎల్ జాక్సన్ ప్రదానం చేశారు. కాంగ్రెషనల్ మెడలియన్ అనేది సమాజ సేవ, దౌత్యరంగం, ప్రపంచ అభివృద్ధికి చేసిన విశిష్ట సేవలకు అందించే అత్యంత ప్రతిష్ఠాత్మక పురస్కారం. కాంగ్రెషనల్ ప్రొక్లమేషన్ అనేది జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో కృషి చేసిన వ్యక్తులకు అందించే అరుదైన గౌరవం. ఈ ప్రొక్లమేషన్ అమెరికా కాంగ్రెస్ అధికారిక రికార్డుల్లో నమోదు కానుంది. డాక్టర్ ఖాన్ చేసిన సేవలు అమెరికా కాంగ్రెస్ చారిత్రక ఆర్కైవ్స్‌లో శాశ్వతంగా నిలిచిపోతాయి. ఈ సందర్భంగా జోనాథన్ ఎల్ జాక్సన్ మాట్లాడుతూ...డాక్టర్ నవాబ్ మీర్ నాసీర్ అలీ ఖాన్ అంతర్జాతీయ భాగస్వామ్యాలను బలోపేతం చేయడంలో, దేశాల మధ్య మధ్యవర్తిగా మెలగడంలో అసాధారణ నాయకత్వాన్ని ప్రదర్శించారన్నారు. గ్లోబల్ సహకారం,సస్టైనబుల్ డెవలప్మెంట్, అంతర్జాతీయ వాణిజ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆయన చేసిన కృషి దౌత్య రంగంలో అత్యున్నత విలువలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. ఆయనకు ఈ పురస్కారాలు అందజేయడం గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. అమెరికా, కజకిస్తాన్, భారత్ దేశాల మధ్య శాంతి,ఆర్థిక సహకారం, అర్థవంతమైన అంతర్జాతీయ అనుసంధానాన్ని ప్రోత్సహించడంలో డాక్టర్ ఖాన్ చూపుతున్న అంకితభావం ఎనలేనిదన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నవాబ్ మీర్ నాసీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ...యునైటెడ్ స్టేట్స్ కాంగ్రెషనల్ మెడలియన్, కాంగ్రెషనల్ ప్రొక్లమేషన్ అందుకోవడం నా జీవితంలో చారిత్రాత్మక గౌరవం అన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక సత్కారాలు అందజేసిన జోనాథన్ ఎల్ జాక్సన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇవి అంతర్జాతీయ సహకారాన్ని, ప్రపంచ పురోగతిని మరింత బలోపేతం చేయాలన్న నా సంకల్పాన్ని మరింత పదిలం చేస్తాయని తెలిపారు.

# ఎలక్ట్రిసిటీ అధికారుల వంగిన స్తంభాలను సరి చేయాలి:

## - బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్
## - వంగిన విద్యుత్ పోల్స్
## - పట్టించుకోనీ అధికారులు



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధిలో ప్రజలకు మేలు చేయాల్సిన అధికారులు మేలు చేయకపోగా కీడు చేసేలా ఉన్నారు. ప్రజలు నిత్యం తిరిగే రోడ్డు మధ్యలో విద్యుత్ పోల్స్ వేయడం తో పాటు వంగిపోయిన పోల్స్ ను కూడా మార్చడం లేదు. చందానగర్ సర్కిల్ పరిధిలో గల మియాపూర్ డివిజన్ లోని మక్త మహబూబ్ పేట్ గ్రామంలో ఓ గల్లీలో విద్యుత్ స్తంభాన్ని రోడ్డు మధ్యలో వేశారు. మరో 4, 5 పోల్స్ వంగిపోయి ప్రమాదకరంగా మారాయి. వాటిని మార్చాలని గ్రామస్థులు కోరడం తో వాటిని పక్కకు మార్చి కొత్తవి ఏర్పాటు చేస్తామని గత 2 నెలల క్రితం పక్కన గుంతలు తీసి వదిలేశారు. నెలలు గడుస్తున్నా పనులు చేయకపోవడంతో ప్రమాదాలు జరగకూడదు అనే ఉద్దేశంతో గ్రామస్తులు తీసిన గుంతలను పూడ్చివేశారు. పట్టించుకోనీ అధికారులు గుండె గణేష్ ముదిరాజ్ గ్రామస్తులు ఎన్ని సార్లు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదనీ, జరగరాని ప్రమాదాలు సంభవిస్తే బాధ్యులెవరని బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సత్వరమే వంగిన విద్యుత్ పోల్స్ ను తొలిగించి కొత్తవి ఏర్పాటు చేయాలని,రోడ్డు మధ్యలో ఉన్న దాన్ని పక్కకు జరుపాలని కోరుతున్నారు. లేదంటే ఆందోళన చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# దీర్ఘకాలిక వ్యాధుల కు పరిష్కార వేదిక పతాంజలి వెల్నెస్ సెంటర్

## - మీడియా సమావేశం లో మాట్లాడుతున్న డాక్టర్ గుప్తా



**బోయినపల్లి, డిసెంబర్14. (ప్రజా జ్యోతి):** బోయిన్ పల్లి లో డాక్టర్ గుప్తా పర్యవేక్షణలో నడుతున్న ఇంటిగ్రేటెడ్ పతాంజలి వెల్నెస్ సెంటర్ లో ఆరోగ్యం, సమతుల్యం , దీర్ఘకాలిక వ్యాధుల పై దృష్టి పెట్టి ప్రతి రోగిని ఆరోగ్యమైన జీవితానికి మార్గ నిర్దేశం చేస్తూ కొత్త జీవితాలకు పునాదులు వేస్తున్నట్లు డాక్టర్ శ్రీనివాస్ గుప్తా తెలిపారు . ఈ నేపథ్యం లో అయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశం మాట్లాడుతూఆయుర్వేదం, ప్రకృతి వైద్యం, యోగా ఆధునిక చికిత్సకు సమానం కావు, కానీ వాటితో కలిసి పనిచేసి, శరీరానికి, మనస్సుకు సమగ్రమైన, సహజమైన ఆరోగ్యాన్ని అందిస్తాయి అని ఇవి వ్యాధి మూలాలను నయం చేయడంపై దృష్టి పెడతాయి అన్నారు దీర్ఘకాలిక వ్యాధులలో మంచి ఫలితాలను చూపుతాయి, ఆధునిక వైద్యంతో కలిపి వాడటం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయి, కానీ వాటికవే సంపూర్ణ ప్రత్యామ్నాయాలు కావు అన్నారు , ఆయుర్వేదం, ప్రకృతి వైద్యం, యోగా అనేవి కేవలం లక్షణాలను తగ్గించడం కాకుండా, శరీరం, మనస్సు, ఆత్మల మధ్య సమతుల్యతను సాధించడంపై దృష్టి పెడతాయి అని తెలిపారు. మూలికలు, ఆహార మార్పులు, మసాజ్‌లు, ధ్యానం, ప్రాణాయామం, యోగాసనాలు, పంచకర్మ (శరీర శుద్ధి) వంటి సహజ పద్ధతులు ఉపయోగిస్తూ ఎన్నో రోగాలకు పరిష్కారం చూపించినట్లు. ఆయుష్ మంత్రిత్వ శాఖ కూడా వీటిని ప్రోత్సహిస్తుంది,ఆధునిక వైద్యంతో కలిపి ఉపయోగించడం వల్ల దీర్ఘకాలిక వ్యాధులలో (ఉదాహరణకు క్యాన్సర్) మంచి ఫలితాలు కనిపిస్తున్నాయంని అయన వెల్లడించారు , దీర్ఘకాలిక, జీవనశైలి సంబంధిత వ్యాధులలో, రోగనిరోధక శక్తిని పెంచడానికి, శరీరాన్ని శుద్ధి చేయడానికి, మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి ఇంటిగ్రేటెడ్ పతాంజలి వెల్నెస్ సెంటర్ పరిష్కార వేదికగా మారిందన్నారు ఈ క్రమం లో వివిధ రాష్ట్రాలనుండి రోగులు ఈ సెంటర్కు వచ్చి చికిత్సపొందుతూ సంపూరణ ఆరోగ్యం తో వెళ్తున్నట్లు తెలిపారు తమకు దేశ వ్యాప్తంగా ఎక్కడ సెంటర్లు లేవని తెలిపారు హార్ట్ ప్రాబ్లమ్స్, క్రానిక్ కిడ్నీ డిసీజ్,కు ఆయుర్వేదం, నాచురోపతి, యోగ ఆధునిక చికిత్సతో మేము నయం చేస్తున్నామన్నారు . కార్యక్రమంలో హెూమియో పతి, అల్లోపతి తో పాటు డాక్టర్ లు మానసరూప, లక్ష్మి పూర్ణిమ , జీవం జ్యోతి మహన్తా , శ్వేతా , జీవన శృతి తదితరులు పాల్గొన్నారు.

# అంతిమయాత్రలో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్ పరిధిలోని కొయ్యబస్తీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నూనె విక్రమ్ రాజ్ తండ్రి నూనె నరసింహ ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నూనె నరసింహ మృతదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి, అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ అంతిమయాత్రలో చందర్, శ్యామ్, మహేష్, బుర్రి యాదగిరి, సూరి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు న్యాయం దిశగా మరో ముందడుగు సికింద్రాబాద్‌లో వర్కర్స్ పాఠశాల ప్రారంభం



**బోయిన్ పల్లి,డిసెంబర్14. (ప్రజాజ్యోతి):** కార్మికుల హక్కుల పరిరక్షణకు, న్యాయానికి సులభంగా చేరువయ్యేలా యాక్షన్‌ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్ట్స్, జిల్లా న్యాయ సేవల సంస్థ (డీఎల్ఎస్ఏ), హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో సికింద్రాబాద్ ఆర్డీవో కార్యాలయంలో వర్కర్స్ పాఠశాలను ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా కార్మికులకు వేతన వివాదాలు, కార్యాలయ వేధింపులు, హింస వంటి సమస్యలపై అవగాహనతో పాటు న్యాయ సహాయం, మధ్యవర్తిత్వానికి మార్గదర్శకత్వం అందించనున్నారు. ప్రతి వారం బుధవారం, శనివారం ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆర్డీవో కార్యాలయంలో కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆర్డీవో పి. సాయి రామ్ ప్రారంభించగా, డిప్యూటీ తహసీల్దార్ రాజిని, యాక్షన్‌ఎయిడ్ ప్రతినిధులు, మధ్యవర్తులు, పారా లీగల్ వాలంటీర్లు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

# రామప్ప ఆలయాన్ని సందర్శించిన యునెస్కో భారత రాయబారి



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):** పారిస్ నుంచి వచ్చిన యునెస్కో భారత రాయబారి, శాశ్వత ప్రతినిధి విశాల్ వీ. శర్మ 2025 డిసెంబర్ 14న తెలంగాణలోని ములుగు జిల్లా పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ వారసత్వ కేంద్రమైన రుద్రేశ్వర రామప్ప ఆలయాన్ని సందర్శించారు. ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతోన్న సంరక్షణ, పరిరక్షణ చర్యలను ఆయన సమీక్షించారు. యునెస్కోకు సంబంధించిన ప్రతిష్ఠాత్మక ప్రపంచ వారసత్వ కమిటీ 46వ సెషన్‌కు విశాల్ వీ. శర్మ చైర్మన్‌గా వ్యవహరించారు. ఈ కీలక పదవిని నిర్వహించిన మొదటి భారతీయుడు. ఇటీవల ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగిన ఇంటర్ గవర్నమెంటల్ కమిటీ ఫర్ సేఫ్‌గార్డింగ్ ది ఇంటాంజబుల్ కల్చరల్ హెరిటేజ్ 20వ సెషన్‌కు కూడా ఆయన అధ్యక్షత వహిం చారు. ఈ సమావేశంలోనే దీపావళిని యునెస్కోకు చెందిన ఐసీహెచ్ జాబితాలో చేర్చారు. 2021లో రాయబారి విశాల్ వీ. శర్మ సారథ్యంలోనే రామప్ప ఆలయం కూడా ప్రపంచ వారసత్వ జాబితాలో చేరింది. ఇన్‌కోయిస్ (ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్) కార్యక్రమం కోసం హైదరాబాద్ వచ్చిన ఆయన.. పరిరక్షణ చర్యల టను సమీక్షించేందుకు ములుగు జిల్లాలో పర్యటించారు. ఏఎస్ఐ నుంచి డిప్యూటీ సూవ రింటెండింగ్ ఆర్కియాలజిస్టు డాక్టర్ హెచ్. ఆర్. దేశాయ్, డిప్యూటీ సూపరిం టెండింగ్ ఆర్కియాలజికల్ ఇంజనీర్ శ్రీ కృష్ణ చైతన్య, అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్టు డాక్టర్ రోహిణి పాండే-అంబేద్కర్, ఇన్‌కోయిస్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ నాగోజీరావు తదితరులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపల్లి గ్రామంలో మిద్దె ప్రమీల గోపాల్ రెడ్డి గెలుపు ఖాయం

- సర్పంచ్ గా గెలిస్తే ప్రతి ఇంటికి టాక్సీలు, ఫిల్టర్ వాటర్ ఉచితంగా అందిస్తాం
- గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మిద్దె ప్రమీల గోపాల్ రెడ్డి ఖాయం



**మహేశ్వరం, డిసెంబర్ 14, (ప్రజా జ్యోతి)**సర్పంచ్ గా గెలిస్తే ప్రతి ఇంటికి టాక్సీలు, ఫిల్టర్ వాటర్ ఉచితంగా అందిస్తాం అని నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మిద్దె ప్రమీల గోపాల్ రెడ్డి ఖాయం అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీని అభివృద్ధి చేస్తానని అన్నారు. మహేశ్వరం మండలం నాగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మిద్దె ప్రమీల గోపాల్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనే రంగాల్లో అభివృద్ధి చేయడం లక్ష్యంగా పనిచేస్తానని ముఖ్యంగా మా గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి టాక్సీలు, ఫిల్టర్ వాటర్ ఉచితంగా ఇవ్వడం, ఆడపిల్ల పుడితే 5000 రూపాయలు డిపాజిట్, ఎస్సి,బిసి కమ్యూనిటీ హాల్ ను నిర్మిస్తాం,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కోసం చేస్తామని అన్నారు. నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని అధిక నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించడానికి నా వంతు కృషి చేస్తానని మిద్దె ప్రమీల గోపాల్ రెడ్డి అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వస్తున్నాను అని మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేసి ఆశీర్వదించి గెలిపించాలని విద్య ప్రమీల గోపాల్ రెడ్డి అన్నారు. గ్రామ అభివృద్ధి జరగాలంటే నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మిద్దె ప్రమీల గోపాల్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఫ్యూచర్ సిటీ ఫలాలు యువతకు అందాలి

- ఢిల్లీలో అగ్రనేతతో భేటీ అయిన తెలుగు రాష్ట్రాల నేతలు
- స్థానిక ఎన్నికల్లో హస్తం దే హవా
- కాంగ్రెస్ నేత మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



**మహేశ్వరం, డిసెంబర్ 14, (ప్రజా జ్యోతి)** సర్పంచ్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడిన అభ్యర్థులే భారీ విజయం సాధిస్తున్నారని కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ ఢిల్లీలో తెలుగు రాష్ట్రాల కాంగ్రెస్ నేతలతో అగ్రనేత రాహుల్ గాంధీ గారు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలు, తెలంగాణ సమగ్రాభివృద్ధిని యువనేత దృష్టికి లక్ష్మారెడ్డి తీసుకెళ్లారు. భారత్ ఫ్యూచర్ సిటీతో అంతర్జాతీయ పెట్టుబడులు తెలంగాణకు విస్తృతంగా రానున్నాయని రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లారు కిచ్చెన్న గ్లోబల్ సమ్మిట్ విజయవంతంపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో రాష్ట్రాభివృద్ధి మరియు పార్టీ పటిష్టంగా మారుతుందని కె ఎల్ ఆర్ చెప్పారు. అందుకు నిదర్శనమే సర్పంచ్ ఎన్నికల్లో సింహభాగం కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తున్నారని అన్నారు. ఫ్యూచర్ సిటీ– గ్లోబల్ సమ్మిట్ ఫలాలు యువత, నిరుద్యోగులకు అందేలా అధిక ప్రాధాన్యం ఇవ్వాలని రాహుల్ గాంధీ సూచించినట్లు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. రాహుల్ గాంధీ గారి భేటీలో కె ఎల్ ఆర్ తోపాటు మాజీ మంత్రి రఘువీరారెడ్డి, ఏపీ మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, జిల్లా అధ్యక్షులు ఓబేదుల్లా కోత్వాల్ ఇతర నేతలు పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

మన్సాన్పల్లి గ్రామాన్ని తిరుగులేని అభివృద్ధి చేసి చూపిస్తా
మాన్ సాన్ పల్లి గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీతో ప్రచారం నిర్వహించిన
మాన్ సాన్ పల్లి సర్పంచ్ అభ్యర్థి వట్టెల పుష్పమ్మ మల్లేష్ యాదవ్



**మహేశ్వరం, డిసెంబర్ 14, (ప్రజా జ్యోతి)** గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని మాన్ సాన్ పల్లి సర్పంచ్ అభ్యర్థి వట్టెల పుష్పమ్మ మల్లేష్ యాదవ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గం మాన్ సాన్ పల్లి సర్పంచ్ అభ్యర్థి వట్టెల పుష్పమ్మ మల్లేష్ యాదవ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాన్ సాన్ పల్లి గ్రామ ంలో భారీగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పుష్పవ్మ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ మాన్ సాన్ పల్లి గ్రామంలో అన్ని రంగాలలో అభి వృద్ధి చేస్తూ ప్రజల కు అండగా ఉంటానని అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు వాటర్ ఏలాంటి సమస్య లేకుండా వారం చేస్తూ ఇండ్లు లేని పేద ప్రజలకు 50 గజాల చొప్పున ఇందిరమ్మ ఇంట్లో నిర్మించి ఇస్తానని ప్రజలకు హామీ ఇచ్చానని అన్నారు. మాన్ సాన్ పల్లి గ్రామాన్ని తిరుగులేని అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఫుట్బాల్ గుర్తుకు ఓటేసి భారీ మెజారితో గెలిపించాలని పుష్పమ్మ మల్లేష్ యాదవ్ అన్నారు.



## ఘనంగా టెక్ మహీంద్రా గ్లోబల్ చెస్ లీగ్ ప్రారంభం



**హైదరాబాద్, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి) :** టెక్ మహీంద్రా, ఫిడే సంయుక్త భాగస్వామ్యం గ్లోబల్ చెస్ లీగ్(జీసీఎల్) మూడవ సీజన్ ముంబైలోని రాయల్ ఒపేరా హౌస్‌లో అట్టహాసంగా ప్రారంభమైందని ఆ సంస్థల ప్రతినిధులు ఆదివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ డిసెంబర్ 14 నుంచి 34 మ్యాచ్‌లలో ఆరు జట్లు గ్రాండ్ ప్రైజ్ కోసం పోటీ పడతాయన్నారు. ఈ సందర్భంగా సీజన్ 3 ట్రోఫీని ఆవిష్కరించారు. త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ ఆల్పైన్ ఎస్‌జి పైపర్స్ మధ్య బ్లాక్‌బస్టర్ మ్యాచ్‌తో ఈ సీజన్ అధికారికంగా ఆదివారం ప్రారంభమయ్యిందని తెలిపారు. మహీంద్రా గ్రూప్ ఛైర్‌పర్సన్ ఆనంద్ మహీంద్రా, చెస్ దిగ్గజాలు విశ్వనాథన్ ఆనంద్, అర్జున్ ఎరిగైసి, ఆర్.ప్రజ్ఞానంద, హారికా ద్రోణవల్లి, అలీరెజా ఫిరౌజా ఈ వేడుకకు హాజరయ్యారని తెలిపారు. ఈ సీజన్ జీసీఎల్ లక్ష్యాలను ప్రపంచ స్థాయి ఆటగాళ్ల ఎంపిక ద్వారా సాధిస్తున్నదని ఛైర్‌పర్సన్ పీయూష్ దూబే తెలిపారు. భారత్ లోని అభిమానులు జియోస్టార్ నెట్‌వర్క్‌లో లీగ్‌ను చూడవచ్చన్నారు. టిక్కెట్లు డిస్ట్రిక్ట్ యాప్ ద్వారా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## గెలుపు దిశగా కొలను ప్రసన్న రవీందర్ రెడ్డి విస్తృత ప్రచారం



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలోని కవాడిపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొలన ు ప్రసన్న రవీందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలంటూ ఆదివారం పెద్ద అంబర్ పేట్ తాజా మాజీ కౌన్సిలర్ వద్దేపల్లి విజేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి బాల్ రాజ్ యాదవ్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కొలను ప్రసన్న రవీందర్ రెడ్డి కి మద్దతుగా గ్రామస్తులు స్వచ్ఛందంగా తరలివచ్చి ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ లోని ప్రతి గడపకు వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి మార్గం చూపేది అభివృద్ధికి బాటలు వేసేది కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాం గ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తేనే సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుం దన్నారు. కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే నాయకురాలిగా కాకుండా సేవకురాలిగా సేవలందిస్తుందన్నారు. ఓటర్ల నుండి సానుకూలంగా స్పందన రావడంతో వారు విజయంపై ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాశయ్య,మెరుగు సత్తయ్య యాదవ్,సువర్ణ,రసాల మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఎస్.కే సమాజ్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ విప్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 14(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద జగద్గిరిగుట్ట ఎస్.ఎస్.కే సమాజ్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ వేణు యాదవ్ ఎస్.ఎస్.కే సమాజ్ అధ్యక్షులు హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి దడంకే మాణిక్, వైస్ ప్రెసిడెంట్ రఘు, జాయింట్ సెక్రెటరీ నాగేందర్, ట్రెజరర్ శివకృష్ణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే గ్రామాన్ని తిరుగులేని అభివృద్ధి చేస్తా

**- మహేశ్వరంలో పోతర్ల సుదర్శన్ యాదవును గెలిపిస్తేనే అభివృద్ధి**

**- బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థి పోతర్ల సుదర్శన్ యాదవ్ గెలుపు ఖాయం**

**- మహేశ్వరం బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థి పోతర్ల సుదర్శన్ యాదవ్**



**మహేశ్వరం, డిసెంబర్ 14, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే గ్రామాన్ని తిరుగులేని అభివృద్ధి చేస్తానని మహేశ్వరం బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థి పోతర్ల సుదర్శన్ యాదవ్అన్నారు. స్థానిక ఎన్నికల సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం లో సుదర్శన్ యాదవ్ ముమ్మరం గా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే గ్రామాన్ని తిరుగులేని అభివృద్ధి చేస్తానని బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థి పోతర్ల సుదర్శన్ యాదవ్ అన్నారు. మహేశ్వరం మండల కేంద్రంలో మహేశ్వరం గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అన్ని రంగాల్లో మన గ్రామాన్నీ అభివృద్ధి చేస్తానని బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి పోతర్ల సుదర్శన్ యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల అభివృద్ధి చేయడం లక్ష్యంగా పనిచేస్తానని ముఖ్యంగా గ్రామంలో ఏ సమస్యలున్నా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో పేద ప్రజలకు అండగా ఉంటూ వారికి ఎలాంటి కష్టం రాకుండా చూసుకుంటానని ఇంటి ఇంటికి ప్రచారంలో భాగంగా హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వస్తున్నానని మీ అమూల్యమైన ఓటు ఫుట్బాల్ గుర్తుకు వేసి ఆశీర్వదించి గెలిపించాలని పాతర్ల సుదర్శన్ యాదవ్ కోరరు. గతంలో గతంలో పార్టీలకు చెందిన వారికి అవకాశం కల్పించారు. బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్నానని ప్రజలు ఫుట్బాల్ గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సుదర్శన్ యాదవ్ కోరారు. మహేశ్వరం అభివృద్ధి కుంటుపడుతుందని అభివృద్ధి లేక ఇబ్బందులు జరుగుతున్నాయని వెంటనే బిజెపి బలపరిచిన అభ్యర్థి సుదర్శన్ యాదవ్ వార్డు సభ్యులందరినీ భారీ మెజార్టీతో గెలిపించాలని సుదర్శన్ యాదవ్ కోరారు.

## బండారి లేఅవుట్ కాలనీ కనకాల కట్ట మైసమ్మ దేవస్థానానికి నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షుడిగా తాటికాయల వెంకటేష్ ఎంపిక



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి)** నిజాంపేట్ పెద్దలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి , లీడర్ కొలన్ నరసింహారెడ్డి , మేకల వెంకటేష్ ,కొలన్ జనార్దన్ రెడ్డి , కుమార్ యాదవ్ ,ఆవుల సురేష్ యాదవ్, మరియు కాలనీ ప్రజల సమక్షంలో బండారి లేఅవుట్ కాలనీ కనకాల కట్ట మైసమ్మ దేవస్థానముకు నూతన కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షుడిగా తాటికాయల వెంకటేష్ మరియు 15 మంది అతని జనరల్ బాడీ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నిజాంపేట గ్రామ పెద్దలు నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపి మీరు తీసుకున్న ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తే అమ్మవారి ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దలు మరియు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాఫర్ గూడా సర్పంచ్ అభ్యర్థి ఎర్ర వెంకటేష్ ను భారీ మెజార్టీతో గెలిపించండి



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని జాఫర్ గూడా గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అభ్యర్థి ఎర్ర వెంకటేశును భారీ మెజార్టీతో గెలిపించాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జాఫర్ గూడా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సర్పంచ్ అభ్యర్థి ఎర్ర వెంకటేష్ తో కలిసి ఎన్నికల ప్రచార వాహనంపై తమ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ గడ్డపై పుట్టిన మీ బిడ్డను నేనని ఈ గ్రామంలో ఉన్న ప్రతి సమస్య తనకు తెలుసునని ఎర్ర వెంకటేశుని గెలిపించే బాధ్యత మీరు తీసుకోండి మీ గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యతను నేను తీసుకుంటాను అన్నారు. అనంతరం ఎర్ర వెంకటేష్ మాట్లాడుతూ జాఫర్ గూడ సర్పంచిగా తనను గెలిపిస్తే నాయకుడిగా కాకుండా సేవకుడిగా గ్రామ అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ వైస్ చైర్మన్ చామ విజయ శేఖర్ రెడ్డి,బాటసింగారం సహకార బ్యాంక్ చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి. హయత్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చామ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బజరంగ్ హిల్స్ (వెన్నలగడ్డ)లో రోడ్డు డ్రైనేజీ సమస్యలపై ప్రత్యక్ష పరిశీలన



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 14(ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని బజరంగ్ హిల్స్ (వెన్నలగడ్డ) కాలనీలో రోడ్లు, డ్రైనేజీ సమస్యల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు తెలియజేయ డంతో, వారితో కలిసి కాలనీ అంతటా పర్యటించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో సంతోష్ కుమార్,సాయిబాబా,ఎల్.కే.నరసింహ,మధుసూన్ రాజు,స తా,అమరావతి ,యాదమ్మ,లావణ్య,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యం బి కే ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరి కిషోర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 295 బౌరంపేట్ లో 13 వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషోర్ రెడ్డిమాట్లాడుతూ. . బి కేర్ ఫౌం టడేషన్ ఉచిత వైద్య సేవలకు ప్రజల నుండి విశేషమైన ఆదరణ లభించడం చాలా సంతోషంగా ఉంది. పేద మధ్యతరగతి ప్రజలు ఉంటున్న బస్తీలలో బి కే ఆర్ ఫౌండేషన్ ఉచిత వైద్య సేవలు మరింత వేగవంతం చేస్తామని తెలియజేశారు. కంటి ఆపరేషన్ మోకాలు నొప్పి ఆపరేషన్ సర్జరీలు చేయించుకున్న వారితో మాట్లాడడం జరిగింది వారు చూస్తున్న ప్రేమాభిమానాలకు రుణపడి ఉంటానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి నవీన్ రెడ్డి ఆర్ సాదు యాదవ్ ఆకుల ప్రేమ్ కుమార్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ సాల్మన్ రాజ్ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కుత్బుల్లాపూర్ విలేజ్ కురుమ సంఘం ప్రెసిడెంట్ గా నార్లకంటి బాలయ్య



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ విలేజ్ కురుమ సంఘం ప్రెసిడెంట్ పదవి కాలం పూర్తి కావడం తో ఈ రోజు కురుమ సంఘం పెద్దలు కులస్తులు బీరప్ప టెంపుల్ నందు సమావేశం నిర్వహించి కొత్త ప్రెసిడెంట్ గా నార్లకంటి బాలయ్య ఏకగ్రీవంగా ఎనుకోవడం జరిగింది. దీనికి కులస్తులు అందరూ ఆమోదించడం జరిగింది. ఈ సందర్భంగా నార్లకంటి బాలయ్య మాట్లాడుతూ నా పై నమ్మకంతో ఈ పదవి కట్టపెట్టడం సంతోషంగా ఉంది అని కులస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అందరిని కలుపుకొని కురుమ సంఘం మరియు బీరప్ప టెంపుల్ అభివృద్ధి కి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం కులస్తులు మరియు బీరప్ప టెంపుల్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# మహేశ్వరం సర్పంచ్ అభ్యర్థి కాకి ఈశ్వర్ ను గెలిపిస్తేనే అభివృద్ధి

**- గత పది ఏళ్లలో అభివృద్ధి నోచుకోని మహేశ్వరం**

**- అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అన్ని రంగాలలో అభివృద్ధి**

**- మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాకి ఈశ్వర్ భారీ ర్యాలీ**

**- మాజీ జెడ్పి చైర్మన్ అనిత హరినాద్ రెడ్డి**

**- టీపీసీసీ సభ్యుడు టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి**

**- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాకి ఈశ్వర్**



**మహేశ్వరం, డిసెంబర్ 14, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం సర్పంచ్ అభ్యర్థి కాకి ఈశ్వర్ ను గెలిపిస్తేనే అభివృద్ధి జరుగుతుందని మాజీ జెడ్పి చైర్మన్ అనిత హరినాద్ రెడ్డి, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి అన్నారు. స్థానిక ఎన్నికల సందర్భంగా మహేశ్వరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాకి ఈశ్వర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భారీగా ప్రజలతో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలను ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. అనంతరం కాకి ఈశ్వర్ ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసిన మాజీ జెడ్పి చైర్మన్ అనిత హరినాద్ రెడ్డి టీపీసీసీ సభ్యుడు టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాకి ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత పది సంవత్సరాలు గా మహేశ్వరం అభివృద్ధి జరగకుండా కుంటు పడిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున పార్టీ అభ్యర్థి గెలిపిస్తే సంక్షేమ పథకాలు అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్ల, సన్న బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, రైతులకు రుణమాఫీ అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందిస్తుందని కాకి ఈశ్వర్ ను గెలిస్తే మహేశ్వరం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని పేద ప్రజల కోసం ఇండ్లు లేని నిరుపేదల కోసం 10 ఎకరాల స్థలం తీసుకొని ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు కట్టిస్తానని కాకి ఈశ్వర్ హామీ ఇచ్చారు. అభివృద్ధి కోసం కాకి ఈశ్వర్ ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తున్న వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఎల్బీనగర్ చౌరస్తాలోని కామినేని పరిధిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ఘనంగా ఆవిష్కరించారు అంబాల మల్లేష్ అధ్యక్షతనలో నిర్వహించినటువంటి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాజీ శాసనసభ స్పీకర్ స్వామి గౌడ్ జై హింద్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన వీరుడు అణగారిన వర్గాల ఆశాజ్యోతి విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అంచెలంచెలుగా ఎదిగిన మహా వీరుడు అని అన్నారుసర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో మొఘల్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు. సర్వాయి పాపన్న గౌడ్ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి, అంచెలంచెలుగా ఎదిగి ఒక వీరుడిగా మారారు. పాపన్న గౌడ్ పోరాటాలు అణగారిన వర్గాల ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని నింపాయి. ఆయన ధైర్యసాహసాలు, ప్రజా పోరాటాలు తెలంగాణ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని పొందారు ఇప్పటికీ ఆయనను ఒక వీరుడిగా పోరాట యోధుడిగా ఒక మంచినాయకుడిగా స్మరించుకుంటారు. తెలంగాణలోని చాలా ప్రాంతాల్లో విగ్రహాలు, స్మారక చిహ్నాలు మనకు అడుగున కనిపిస్తాయి. అని అన్నారు వారి అడుగుజాడల్లో వారి ఆశయ సాధన కోసం మనం ఎల్లప్పుడూ ముందు ఉండాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలోఅంబాల మల్లేశం గౌడ్ అధ్యక్షులు పల్లె గణేష్ గౌడ్ వీరమల్ల వెంకటేష్ గౌడ్ కొత్త వెంకటేష్ గౌడ్ బోడిగేస్వామి గాడ్, కొండూరు లక్ష్మీపతి గౌడ్ బోడా వెంకటరమణ గౌడ్ బత్తినీ కిషన్ గౌడ్ రావుల సంతోష్ గౌడ్, గొని కిషోర్ రౌడ్ బత్తీనీ శ్రీనివాస్ గౌడ్, ఎరుకల మల్లేష్ గౌడ్, సబ్బా రాజు గౌడ్, తోర్పునూరి అశోక్ గౌడ్, అంబాల తరుణ్ గౌడ్, పల్లె రాకేష్ గౌడ్, బొల్లిపల్లి వెంకటేష్ గౌడ్, కొత్త రామ్ చరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మాధవ నగర్ నూతన అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ ఘన సన్మానం

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** చంపాపేట డివిజన్ మాధవ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన గోపాల్ ముదిరాజ్ చంపాపేట్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ గండికోట శ్రీనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీ అభివృద్ధికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు నూతనంగా ఎన్నికైనటువంటి నూతన కార్యవర్గ సభ్యులందరికీ కూడా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రణీత్ మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మనీష్, శివ, యశ్వంత్, భాను, కోమల్, సందీప్, శివ శంకర్ దీపక్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు



# రేపటి నుండి ధనుర్మాసం ఉత్సవాలు

## ఉత్సవాలకు సిద్ధమైన బోయినపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం

**బోయినపల్లి, డిసెంబర్ 14. (ప్రజా జ్యోతి):** విష్ణుమూర్తికి ఇష్టమైన మాసం ధన్ముర్మాసం. విష్ణు ఆలయాల్లో నెలరోజుల పాటు విశేషమైన సేవలు జరిపిస్తారు. దేవతలు కూడా ఈ మాసాన్ని బ్రహ్మముహూర్తంగా భావిస్తారు. కంటోన్మెంట్ ప్రాంతం లో ప్రసిద్ధి చెందిన బోయినపల్లి న్యూ సిటీ కాలనీ లో ని వేంకటేశ్వర స్వామి ఆలయం లో మంగళవారం ఉదయం 6. గంటలకు నెలగంటు పెట్టేందుకు బ్రాహ్మణులు నిర్ణయించారు. ఈ నేపథ్యం లో ఉత్సవ విగ్రహాలను శిధి చేసే పనిలో వున్నారు రేపు 16 డిసెంబర్ నాడు ప్రారంభమై జనవరి 14 సంక్రాంతి ముందు రోజు తో ముగుస్తుంది. ఈ మాసంలో మేలుకొలుపులు గంటజంగాల పాటలు ఇళ్ల ముందు రంగవల్లుల సందడి ఉంటుంది. మహిళలు తెల్లవారు జామునే వెనకటేశ్వర స్వామి ఆలయాలకు చేరుకొని దేవాలయాల్లో గోదారంగనాథ స్వాములకు కొలవడం ఈ నెలంతా జరుగుతుంది. గంగిరెద్దుల ఆటలు విధుల్లో కనిపించనున్నాయి. సంక్రాంతి వరకు ఈ వేడుకల అనందాయకంగా నిర్వహిస్తారు. ముక్కోటి ఏకాదశి నాడు మహావిష్ణువుని ఉత్తర ద్వారం ద్వారా వెళ్లి దర్శిస్తే దేవతలు దీవిస్తారనేది నమ్మకం. శ్రీవెంకటేశ్వరస్వామి దేవాస్థానాల్లో నెలరోజలు పాటు ధనుర్మాస వేడుకుల్లో భాగంగా 30 పాశురాల్లో గోదారంగనాథస్వాములకు భక్తులు పూజలు నిర్వహించనున్నారు.

# డిజిటల్ అక్షరాస్యతకు ఊతమిస్తూ టి-వర్క్స్ వద్ద డిజిటల్ లిటరసీ రన్ 2025

**- 1000 మందికి పైగా పాల్గొన్న 3 కిలోమీటర్ల రన్ వాక్**




**శేరిలింగంపల్లి, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):** క్రిటి సోషల్ ఇనిషియేటివ్స్, ఏఎండి భాగస్వామ్యంతో, హైదరాబాద్ రాయదుర్గం లోని టి-వర్క్స్ వద్ద డిజిటల్ లిటరసీ రన్'ను నిర్వహించిందని ఈరోజు నగరం లో విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నా ు. 3 కిలోమీటర్ల వాక్/రన్ ద్వారా సాంకేతికత ఆధారంగా డిజిటల్ సమావేశం డిజిటల్ ఇన్‌క్లూజన్ యువత సాధికారతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కుటుంబ సభ్యులు, స్వచ్ఛంద కార్యకర్తలు, ఏఎండి ఉద్యోగులు, భాగస్వామ్య సంస్థలు సహా 1,000 మందికి పైగా ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రిటి సోషల్ ఇనిషియేటివ్స్ 2009 నుంచి మహిళల నైపుణ్యాభివృద్ధి, పిల్లల విద్య రంగాల్లో పనిచేస్తోంది. యువత సాధికారత లక్ష్యంగా పలు ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్య, డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమాలను అమలు చేస్తోంది. గత రెండు సంవత్సరాలలో ఏఎండి, క్రిటి సోషల్ ఇనిషియేటివ్స్ సంయుక్తంగా అమలు చేసిన ప్రాజెక్టుల ద్వారా 10,000 మందికి పైగా లబ్ధిదారులకు చేరువయ్యాయి. డిజిటల్ లిటరసీ రన్ ఈ లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తూ, విద్యార్థులు, కుటుంబాలు, భాగస్వామ్య సంస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి డిజిటల్ నైపుణ్యాల మార్పు శక్తిని సెలబ్రేట్ చేసింది. ఈ సందర్భంగా క్రిటి సోషల్ ఇనిషియేటివ్స్ ట్రస్టీ శ్రీలత చెబ్రోల్ మాట్లాడుతూ... ఈ డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరికీ అవసరమైన డిజిటల్ అక్షరాస్యత నైపుణ్యాలు అందుబాటులో ఉండటం చాలా కీలకం. ఈ అవసరంపై అవగాహన పెంచడమే ఈ రన్ లక్ష్యం. ఈ రంగంలో పనిచేస్తున్న అనేక ఎన్‌జీవోలను ఒకచోట చేర్చగలిగాం. యువతకు ఈ నైపుణ్యాలు అందించేందుకు గేయం డి తో కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. లబ్ధిదారులు కలిసి పరుగెత్తుతూ డిజిటల్ లిటరసీని జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది, అని అన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభ సందర్భంగా ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ %ఒ% కంట్రీ హెడ్ జయ జగదీష్ మాట్లాడుతూ... ఏఎండి ఇండియాలో మేము సమావేశం (ఇన్‌క్లూజన్) సమాన అవకాశాలు నాణ్యమైన విద్యకు ప్రాప్యతతోనే ప్రారంభమవుతాయని విశ్వసిస్తున్నాం. ఎస్ టిఈయం విద్య ఒక విషయం మాత్రమే కాదు అది అవకాశాలకు, సాధికారతకు, దీర్ఘకాలిక సమావేశానికి ద్వారం. ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్య, డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమాలను ప్రవేశపెట్టే మా నిరంతర ప్రయత్నాల ద్వారా, యువ మేధావులు భవిష్యత్తుకు బలమైన పునాది నిర్మించుకోవడంలో మేము నిబద్ధంగా ఉన్నాం అని తెలిపారు.



## ప్రచారంలో దూసుకుపోతూ గెలుపు వైపు అడుగులు వేస్తున్న సర్పంచ్ అభ్యర్థి ప్రియ




**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధిలోని మజీద్ పూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రలోభాలకు లొంగకుండా అవినీతి లేని సమాజం నిర్మించుకుందామనే ఏకైక లక్ష్యంతో ఓపిడిఆర్,మిత్రపక్ష పార్టీలు,స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బలపరిచిన గ్రామ ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్ బరిలో నిలిచిన మేడిపల్లి ప్రియ తన ప్రచారంలో దూకుడు పెంచి గెలుపే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు. ఈ క్రమంలో ఆదివారం మాజీ సర్పంచ్ పోచంపల్లి సుధాకర్ సర్పంచ్ అభ్యర్థి ప్రియతో కలిసి అహర్నిశలు ఆమె విజయం కోసం కష్టపడుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ప్రియా మాట్లాడుతూ తాను సర్పంచిగా గెలుపొంది పేరు తెచ్చుకోవాలని ఆశించడం లేదని,గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తనకు ఒక అవకాశం కల్పించాలని మాత్రమే తాను విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. తన ప్రచారానికి ఓటర్ల నుండి విశేషంగా స్పందన వస్తుండడంతో రెట్టించిన ఉత్సాహంతో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ

**-అంబాల మల్లేష్ గౌడ్**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఎల్బీనగర్ చౌరస్తాలోని కామినేని పరిధిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ఘనంగా ఆవిష్కరించారు అంబాల మల్లేష్ అధ్యక్షతనలో నిర్వహించినారు సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన వీరుడు అణగారిన వర్గాల ఆశాజ్యోతి విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అంచెలంచెలుగా ఎదిగిన మహా వీరుడు అని అన్నారుసర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో మొఘల్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు. సర్వాయి పాపన్న గౌడ్ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి, అంచెలంచెలుగా ఎదిగి ఒక వీరుడిగా మారారు. పాపన్న గౌడ్ పోరాటాలు అణగారిన వర్గాల ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని నింపాయి. ఆయన ధైర్యసాహసాలు, ప్రజా పోరాటాలు తెలంగాణ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని పొందారు ఇప్పటికీ ఆయనను ఒక వీరుడిగా పోరాట యోధుడిగా ఒక మంచినాయకుడిగా స్మరించుకున్నారు తెలంగాణలోని చాలా ప్రాంతాల్లో విగ్రహాలు, స్మారక చిహ్నాలు మనకు అడుగున కనిపిస్తాయి. అని అన్నారు వారి అడుగుజాడల్లో వారి ఆశయ సాధన కోసం మనం ఎల్లప్పుడూ ముందు ఉండాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో అంబాల మల్లేశం గౌడ్ అధ్యక్షులు పల్లె గణేష్ గౌడ్ వీరమల్ల వెంకటేష్ గౌడ్ కొత్త వెంకటేష్ గౌడ్ బోడిగేస్వామి గాడ్, కొండూరు లక్ష్మీపతి గౌడ్ బోడా వెంకటరమణ గౌడ్ బత్తినీ కిషన్ గౌడ్ రావుల సంతోష్ గౌడ్, గొని కిషోర్ రౌడ్ బత్తీనీ శ్రీనివాస్ గౌడ్, ఎరుకల మల్లేష్ గౌడ్, సబ్బా రాజు గౌడ్, తోర్పునూరి అశోక్ గౌడ్, అంబాల తరుణ్ గౌడ్, పల్లె రాకేష్ గౌడ్, బొల్లిపల్లి వెంకటేష్ గౌడ్, కొత్త రామ్ చరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మొయినాబాద్ మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి





**మొయినాబాద్, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి )** మండలంలోని కనకమామిడి , కేతిరెడ్డి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆదివారం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సందర్శించి, ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించారు. ఓటింగ్ ముగిసిన వెంటనే లెక్కింపు ప్రక్రియ ప్రారంభించి, ఫలితాలను వెంటనే ప్రకటించాలని ఆయన ఆదేశించారు. పోలింగ్ పూర్తయ్యేంతవరకు పటిష్ట బందోబస్తు కొనసాగించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రజలందరూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో తప్పకుండా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ గౌతమ్ కుమార్, మండల అధికారిని సంధ్య, పోలీసులు ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన రెండో దశ ఎన్నికలు

### 23 గ్రామ పంచాయతీలు, 183 వార్డు స్థానాలకు ఎన్నికలు

### -ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు

### -ముడిమ్యాల ఎన్నికల పోలింగ్ కేంద్ర్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**చేవెళ్ల డిసెంబర్ 14(ప్రజా జ్యోతి):** చేవెళ్లలో రెండో దశ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 25 గ్రామ పంచాయతీ స్థానాలకు రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. 218 వార్డులకు 35 వార్డులు ఏకగ్రీ వం కాగా, ఆదివారం 23 గ్రామపంచాయతీలు, 183 వార్డు స్థానా లకు ఎన్నికలు జరిగాయి. ఎన్నికల కేంద్రాలలో ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. చేవెళ్ల మండలంలో 83% పోలింగ్ నమోదయింది.

**ముడిమ్యాల ఎన్నికల కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

రెండో దశ ఎన్నికలలో భాగంగా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేవెళ్ల మండలం ముడిమ్యాల ఎన్నికల కేంద్రాన్ని సందర్శించారు. ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు.

**చేవెళ్ల మండలంలో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు.**

1గొల్లగూడ – లొంక శ్రీనివాస్ గౌడ్2హస్తెపూర్ –జ్యోతి భూపాల్ గౌడ్ 3.నాంచెరు– పులుమామిడి అశోక్
4.సింగప్పగూడ– ఇటీకేపల్లి రవి5. ఈర్లపల్లి – ముత్తంగి లావణ్య రాజశేఖర్6. అంతారం – జుట్టు రామస్వామి
7.కమ్మెట – పద్మమ్మ కృష్ణ గౌడ్8. ఖానాపూర్– గజగాని సింధూర వెంకటేష్ 9.న్యాలట– గూడెపు భుచ్చయ్య 10.ఎంకేపల్లి– బొమ్మిడి మహిపాల్ రెడ్డి11.అల్లవాడ– జుట్టు లావణ్య యాదయ్య12.ఆలూర్ – భాగ్య శేఖర్ గౌడ్ 13.బస్తేపూర్– లక్ష్మీ ప్రవీణ్ 14.చన్‌వెల్లి– ఏకగ్రీవం గుండన్నగారి ప్రభాకర్ రెడ్డి15.దేవరాంపల్లి– బచ్చంగారి మనీలా నరహరి రెడ్డి16.గొల్లపల్లి – చెవుల నిర్మల నర్సింలు 17.గుండాల– నక్క బుచ్చిరెడ్డి 18.కుమ్మెర– చెన్నోళ్ళ అనురాధ లేట్ అశోక్ 19.కౌకుంట్ల– భార్ల పల్లి మల్లారెడ్డి 20.మీర్జాగూడ – ఏకగ్రీవం సుష్మ మల్లేష్21.ముడిమ్యాల– గౌడిచర్ల శ్రీనివాస్.
22.రే గడి ఘనపూర్ – తిప్పని మాధవి రామ్ రెడ్డి23 .రావులపల్లి– గోటూరి రామచంద్రయ్య గౌడ్24.తల్లారం – కావలి లక్ష్మీ ప్రసన్న శేఖర్ 25.తంగడపల్లి– పామెన రాములు సర్పంచ్ అభ్యర్థులుగా గెలుపొందారు.



















# తలకొండపల్లి మండలంలో సర్పంచులుగా గెలిచిన విజేతలు




**తలకొండపల్లి డిసెంబరు14 (ప్రజాజ్యోతి):**రెండవ సాదారణ ఎన్నికలలో భాగంగా తలకొండపల్లి మండలంలోని 32 గ్రామపంచాయతీలలో మాదాయిపల్లి,బల్సుల పల్లి,కొరి ంతకుంట గ్రామాలు ఇటివల ఏకగ్రీవం అయ్యాయి.మిగిలిన 29గ్రామాలలో ఆదివారం నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్-16,కాంగ్రెస్-7,బిజెపి-1,ఇండిపెండెంట్-5లుగా గెలుపొందారు.మండలంలో సర్పంచ్‌లుగా గెలిచిన విజేతల వివరాలు చూస్తే కొన్ని గ్రామాలలో మెజారిటీ ప్రకటించారు.కొన్ని గ్రామాలలో పూర్తి వివరాలు రాలేదు...రాంపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ 70ఓట్ల మెజారిటీ,అంతారం గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి బైరపాగా జంగమ్మబాలస్వామీ 219ఓట్ల మెజారిటీ,చంద్రధనలో బిఆర్ఎస్ అభ్యర్థి సొల్లు రంగమ్మరాములు 305మెజారిటీ,చీపునుంతల కాంగ్రెస్ అభ్యర్థి గుజ్జల లక్మమ్మ ఆశన్న 70మేజారిటి,చెన్నారం కాంగ్రెస్ అభ్యర్థి రాత్లావత్ రజిత రాజు 45మేజారిటి,చౌదరి పల్లి కాంగ్రెస్ అభ్యర్థి మెరిగే భారతమ్మగోపాల్ 15మేజారిటి,చుక్కాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి మ్యాకం విరేష్ లింగం 350మేజారిటి,దేవుని పడకల్ బిఆర్ఎస్ అభ్యర్థి కానుగుల అనిత మల్లేష్ 288మేజారిటి,గడ్డమీది తాండ ఇండిపెండెంట్‌గా బాణావత్ సరోజభీంలాల్ 1మేజారిటి,గౌరిపల్లి ఇండిపెండెంట్‌గా కేతావత్ కల్యాణ్ 8మేజారిటి,గట్టుఇప్పలపల్లిలో బిజెపి అభ్యర్థి జినుకుంట్ల చంద్రశేఖర్ 328 మెజారిటీ,హర్యానాయక్ తాండ బిఆర్ఎస్ అభ్యర్థి కొర్ర శిరిష క్రీష్ణ నాయక్ 78మేజారిటి,జంగారెడ్డిపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి పాసుల మల్లేష్ 300 మెజారిటీ,జూలపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి కడారి శేఖర్ 66మేజారిటి,ఖానాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి దుగ్గపురం అనితశ్రీను 464ఓట్ల మెజారిటీ,నింగారావు పల్లి కాంగ్రెస్ అభ్యర్థి కాసు శ్రీనివాస్ రెడ్డి 394మెజారిటీ,మెదక్ పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అవురిచింతల రమేష్ 81మేజారిటి,పడకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి 77మేజారిటి,పడమటి తాండ బిఆర్ఎస్ అభ్యర్థి వడ్యావత్ శంకర్,పాతకోట తాండ పాత్లావత్ ధర్మ,పెద్దూర్ తాండ ఇండిపెండెంట్ అభ్యర్థి కేతావత్ శ్రీను,పుల్‌సింగ్ తాండ ఇండిపెండెంట్ అభ్యర్థి పాత్లావత్ శ్రీనివాస్ నాయక్,తలకొండపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి కటికెల శేఖర్ యాదవ్ 643మేజారిటి,తుమ్మల కుంట తాండ బిఆర్ఎస్ అభ్యర్థి మూడవత్ బిచ్చాని దేవుల నాయక్,వీరన్న పల్లి ఇండిపెండెంట్‌గా కడారి రామకృష్ణ యాదవ్125మేజారిటి,వెల్జాల్ బిఆర్ఎస్ అభ్యర్థి వారణాసి రాములమ్మ 672మేజారిట ి,వెంకటాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి బుజ్జరి పుష్పమ్మ,వెంకట్రావు పేట బిజెపి అభ్యర్థి 101మేజారితో గెలుపొందారు...

# భర్తను ట్రాక్టర్‌తో తొక్కించి హత్య..

## -భార్య, ప్రియుడు అరెస్ట్






**పరిగి, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి):** అక్రమ సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడన్న కారణంతో భార్య తన ప్రియుడితో కలిసి భర్తను దారుణంగా హత్య చేసిన ఘటన వికారాబాద్ జిల్లా కుల్కచెర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన కేసులో నిందితులిద్దరినీ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.కేసు వివరాల ప్రకారం చౌడపూర్ గ్రామానికి చెందిన కర్రె కవిత భర్త కర్రె రత్నయ్య (32) బ్రుందావన్ బీరు ఫ్యాక్టరీలో లేబర్‌గా పని చేస్తూ వ్యవసాయ పనుల నిమిత్తం ప్రతిరోజూ ఉదయాన్నే పొలానికి వెళ్లేవాడు. గత నాలుగు సంవత్సరాలుగా కవితకు అదే గ్రామానికి చెందిన దాసరి రామకృష్ణతో అక్రమ సంబంధం కొనసాగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ విషయం భర్త రత్నయ్యకు తెలిసి భార్యను హెచ్చరించడంతో, అది తన ప్రియుడికి చెప్పిన కవిత ఇద్దరూ కలిసి రత్నయ్య హత్యకు పథకం వేశారు. అందులో భాగంగా దాసరి రామకృష్ణ ముందుగానే తన బావమరిది దగ్గరి నుండి ట్రాక్టర్ తీసుకొని వచ్చాడు.డిసెంబర్ 13.12.2025 ఉదయం సుమారు 5.45 గంటల సమయంలో రత్నయ్య పాలు పిండేందుకు పొలానికి వెళ్తుండగా, చౌడపూర్ గ్రామ శివారులో పీర్ల మర్రి వద్ద దాసరి రామకృష్ణ ట్రాక్టర్‌తో ఢీకొట్టాడు. తీవ్ర గాయాలతో రత్నయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం నిందితుడు ట్రాక్టర్‌ను తీసుకెళ్లి తిరిగి బావమరిది అప్పగించాడు.ప్రారంభంలో ఇది రోడ్డు ప్రమాదంగా భావించినప్పటికీ, మృతుడి తమ్ముడు దేవయ్య అనుమానం వ్యక్తం చేయడంతో పోలీసులు లోతైన విచారణ చేపట్టారు. విచారణలో నిందితులిద్దరూ నేరాన్ని ఒప్పుకోవడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో ఉపయోగించిన ట్రాక్టర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులైనఏ-1 దాసరి రామకృష్ణ (40),ఏ-2 కర్రె కవిత (32) లను 14.12.2025 నాడు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును ఎస్ఐ వి. రమేష్, సీఐ ఎస్. శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన 2వ విడత పంచాయితీ ఎన్నికలు

## -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 14(ప్రజా జ్యోతి):** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 2వ విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంల ో కొనసాగాయని జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. ఆదివారం జిల్లాలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి, కౌంటింగ్ ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ షేక్ యాస్మిన్ బాష, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్ లతో కలిసి పరిశీలించారు. ఈ సంద ర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025లో భా గంగా 2వ విడతలో జిల్లాలోని బంట్వరం, మోమిన్ పేట్, మార్పల్లి, వికారాబాద్, ధరూర్, కోట్ పల్లి, నవాబ్ పేట్ మండలాలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. జిల్లాలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా ప్రజాప్రతినిధుల వెనకాల భర్తల పేరు ఎందుకు

## స్వాతహాగా ఎదిగే అవకాశం ఇవ్వాలి

## మహిళ కమిషన్‌కు దరఖాస్తు



హైదరాబాద్ మహిళలను స్వాతహాగా ఎదిగేలా అందరూ ప్రయత్నం చెయ్యాలి. కానీ నేడు తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నాయి. కాని చాలా మంది భర్తలు వారి భార్యల వెనకాల భర్తల పేరును, సమావేశాలలో, ప్రకటనలలో వాడుతున్నారు. ఇది మహిళలను స్వతహాగా ఎదిగే అవకాశాన్ని అడ్డుకోవడమే అవుతుంది. వారి ప్రగతిని మన మే తొక్కిపెట్టినవారం అవుతాం. ఇకపై మహిళా ప్రజాప్రతినిధుల పేరు వెనకాల వారి భర్తల పేరు లేకుండా వారిని స్వతంత్రంగా ఎదిగేలా ప్రయత్నం చెయ్యాల్సిన అవసరం ఉంది. మహిళల సాధికారత సాధించినప్పుడే జాతి మనుగడ సాధించినట్టు. అందుకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, తెలంగాణ మహిళ కమిషన్ నుండి రాబోయే రోజు ల్లో ఎక్కడ కూడా మహిళ ప్రజాప్రతినిధుల పేరు వెనకాల వారి భర్తల పేరు వాడకుండా ఆదేశాలు జారీ చేయగలరని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ కోరుతుంది. మహిళ అన్ని రంగాల్లో ఎదిగేలా ఇది దోహద పడుతుందని యూత్ ఫర్ ఫౌండర్ రాజేందర్ పల్నాటి తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్ కి కోరారు..మీరు దీనిపై ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారో మాకు సమాచారం పంపించాలని వారికీ ఫిర్యాదు చేశారు.

# తాండూరులో గంజాయి అక్రమ రవాణా భగ్నం

## -7.6 కిలోల గంజాయి స్వాధీనం ముగ్గురు అరెస్ట్



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 14(ప్రజా జ్యోతి):**వికారాబాద్ జిల్లా మధ్య నిషేధ అండ్ ఆబ్కారీ అధికారి కే. విజయభాస్కర్ ఆదేశాల మేరకు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరి ంటెంట్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం తాండూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గంజ ాయి అక్రమ రవాణాపై దాడులు నిర్వహించారు. రైలు మార్గం ద్వారా గంజాయి తరలించి విక్రయాలు చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు డీటీఎఫ్ వికారాబాద్ బృందం, తాండూరు, వికారాబాద్, పరిగి ఎక్సైజ్ అధికారులతో కలిసి తాండూరు రైల్వే స్టేషన్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద తనిఖీలు చేపట్టింది. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, వారి వద్ద నుంచి 7.6 కిలోల ఎండు గంజాయితో పాటు 366 గ్రాముల గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు అయిన వారు కర్ణాటక, ఒడిశా రాష్ట్రాలకు చెందినవారని అధికారులు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు జిల్లా మధ్య నిషేధ అధికారి శ్రీ కే. విజయభాస్కర్ తెలిపారు. అక్రమంగా గంజాయి పండించడం, రవాణా చేయడం, విక్రయించడం చట్టరీత్యా నేరమని, మాదకద్రవ్యాలపై సమాచారం ఉన్న ప్రజలు 871265754 ఎక్సైజ్ శాఖకు తెలియజేయాలని ఆయన కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

# ఊహించని రీతిలో పంచాయతీ ఎన్నికల ఫలితాలు

## బంట్వారంలో దుర్గంచెరువు మల్లేశం విజయం



**బంట్వారం,డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి):**ఆదివారం జరిగిన రెండవ విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా బంట్వారం మండలవ్యాప్తంగా ఊహి ంచని రీతిలో ఫలితాలు వెలువ డ్డాయి, బంట్వారం బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దుర్గంచెరువు మల్లేశం విజయ ం సాధించారు,( గామంలోని 12 వార్డులకు గాను 4 కాంగ్రెస్, 2 బిజెపి,1 స్వతంత్ర అభ్యర్థి 5 బిఆర్ఎస్ వార్డ్ మెంబర్లు విజయం సాధించారుఈ సందర్భంగా సర్పంచ్ మల్లేశం మాట్లాడుతూ,,,, తమకు ఓటు వేసి గెలిపించిన ప్రతిఒక్కకార్యకర్తకి గ్రామ ప్రజలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.